

అనుదినం.. జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్

08 పేజీలు | ఆదివారం 29 అక్టోబర్ 2023 | www.navatelangana.com

ఫాం 12(బి)తో పోస్టల్ బ్యాలెట్

- నవంబర్ 7లోపు సమర్పించాలి
- నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

2లో...



ఎన్‌టీఆర్.. రాజకీయ అడుగులు నేర్పారు

- మనసున్న మా రాజు చంద్రబాబు
- కమ్మ కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో స్పీకర్ పోచారం

8లో...



కాసుల X ఏనుగు

బాన్సువాడ అభ్యర్థి ఎంపికలో హస్తం కుస్తీ

5లో...

- ఏనుగురవీందర్‌రెడ్డికే అధిష్టానం మొగ్గు..?



అభ్యర్థుల ఎంపికలో హస్తం నేతలు కుస్తీ పడుతున్నారు. నోటిఫికేసన్ విడుదలయ్యే సమయం సమీపిస్తున్నా కనీసం రెండవ జాబితలో కూడా బాన్సువాడ కాంగ్రెస్ అభ్యర్థి పేరు ప్రకటించలేదు. అభ్యర్థుల వడపోతలో ఏకాభిప్రాయం కుదరక ఢిల్లీ పెద్దల చుట్టూ నేతలు తిరుగుతున్నారు. అభ్యర్థుల ఖారారు కంటే వలస నేతలపైనే ఎక్కువ దష్టి సారించారు. బీఆర్ఎస్ అభ్యర్థులు మాత్రం జనంలోకెళ్లి ప్రచారం చుట్టేస్తున్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో ఏకాభిప్రాయం రాలేదంటే కాంగ్రెస్‌ది ఎంత కలహాల కాపురమో అర్థమవుతుందని ఆ పార్టీ నేతలే వ్యాఖ్యానిస్తున్నారు. టికెట్ వస్తుందో..? రాదో..? అనే స్పష్టత రాకపోవడంతో ఆశావాహులు సైతం ప్రజల్లోకి వెళ్లలేకపోతున్నారు. -నవతెలంగాణ, నసురుల్లాబాద్

పెరిగిన పెట్టుబడి
తగ్గుతున్న రాబడి

- అనుకూలించని పత్తిసాగు
- సర్కార్ కంటే.. ప్రయివేటులోనే అధిక ధర
- మద్నూర్ పత్తి మార్కెట్లో నకిలీ పట్టీలతో వ్యాపారుల మోసాలు



నవతెలంగాణ-మద్నూర్

పత్తి పంట సాగు చేస్తున్న రైతుల పరిస్థితి అమ్ముదామంటే అడవి.. కొందామంటే కొరవి అన్న చందంగా మారింది. సాగుకు పెట్టుబడి పెరగగా.. మద్దతు ధర మాత్రం తగ్గుతూ వస్తుంది. రైతుల చేతులో పంట పూర్తి విక్రయాలు జరిగిన తర్వాత ధర పెంచుతూ వ్యాపారుల సేవలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు తరిస్తున్నాయని రైతులు వాపోతున్నారు. తాజాగా మాద్నూర్‌లో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభించగా.. వ్యాపారుల కంటే తక్కువ ధర చెల్లిస్తుండటం గమనార్హం.

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా పత్తి సాగు గత రెండు సంవత్సరాలతో పోలిస్తే విస్తీర్ణం పెరిగింది. 2021 సంవత్సరంలో 27,591 ఎకరాల్లో, 2022లో 28,054 ఎకరాల్లో పత్తి పంట సాగవవ్వగా.. ఈసారి సుమారు 30 వేల పై చిలుకు ఎకరాల్లో పంట సాగు అయినట్టు అంచనా. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా సాగవుతున్న పత్తిని విక్రయించేందుకు మద్నూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తుంది. ఈసారి సైతం కొనుగోలు కేంద్రం ప్రారంభించి.. ఆశించినంత ధర రాకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రంలో నాలుగోస్థానం

మద్నూర్ వ్యవసాయ మార్కెట్ పత్తి వ్యాపారంలో తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 3 లేదా 4వ స్థానంలో కొనసాగుతూ వస్తుంది. మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇటు తెలంగాణ అటు మహారాష్ట్ర కర్ణాటక మూడు రాష్ట్రాలకు పూర్తిగా సరిహద్దులో ఉన్నందున ప్రతి సంవత్సరం పత్తి వ్యాపారాలు అత్యధికంగా జరుగుతాయి. పత్తి కొనుగోళ్ల మిల్లులు మద్నూర్ మార్కెట్ పరిధిలో అత్యధికంగా ఉన్నందున పత్తి పంట సాగుపై ఈ మండల రైతులే కాకుండా నియోజకవర్గంలోని మండలాలతోపాటు కామారెడ్డి జిల్లాలోని పాలు మండలాల్లో పత్తి పంట సాగు చేసే మిగతా 2లో...

పాలస్తీనా ప్రజలపై దుర్మార్గపు సైనిక దాడి ఆపాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో ఇజ్రాయిల్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-కంఠేశ్వర్

పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ దుర్మార్గపు సైనిక దాడిని ఆపాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడిని ఖండిస్తూ, పాలస్తీనాకు సంఘీభావం తెలుపుతూ ఇజ్రాయిల్ దిష్టిబొమ్మను శనివారం దహనం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శంకర్ గౌడ్, నూర్జహాన్ మాట్లాడుతూ.. పాలస్తీనా పై దాడులు ఆపాలని, అమెరికా అండతో అక్టోబర్ 7 నుండి ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధకాండ వల్ల 2000 మంది చిన్నారులు, 6000 మంది ప్రజలు మరణించారని, 18 వేల మంది ప్రజలు గాయాలపాలు అయ్యారని, 10 లక్షల మంది శరణార్థులుగా మారారని తెలిపారు. వేల సంఖ్యలో ఇండ్లు నేలమట్టం అయ్యాయి. చిన్నారులు క్షత గాత్రులకు, వైద్యం అందించే గాజా ఆసుపత్రిలో మిగతా 2లో...


దిష్టిబొమ్మ దహనం చేసి నినాదాలు చేస్తున్న సీఐటీయూ నాయకులు

బోరున విలపించిన వడ్డేపల్లి

- మదన్‌మోహన్ గెలిస్తే.. బీఆర్‌లోకే వెళ్తాడు
- ఆయనను ఓడించడమే లక్ష్యంగా బరిలో నిలుస్తా : వడ్డెపల్లి సుభాశ్‌రెడ్డి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ మదన్‌మోహన్‌కు కేటాయించడంతో వడ్డెపల్లి సుభాశ్‌రెడ్డి శనివారం ఎల్లారెడ్డిలోని తన క్యాంప్ కార్యాలయంలో తన అనుచరులతో సమావేశం నిర్వహించారు. అనుచరులను చూసి భావోద్వేగానికి గుర్త్తె బోరున విలపించారు. టికెట్ వస్తదని ఆశించానని, కానీ ఇవ్వలేదని అయినా తనను కలిసేందుకు వచ్చిన అభిమానులను ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కంటతడి పెట్టుకున్నారు. వడ్డేపల్లి సుభాష్ రెడ్డి రోధించడం చూసి కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ కండువాలను కాంగ్రెస్ ఫ్లెక్సీలను తగులబెట్టారు. కాంగ్రెస్‌లో ఆయా పదవుల్లో ఉన్న నాయకులు తమ రాజీనామాలను ఢిల్లీలో ఉన్న అధిష్టానానికి పంపిస్తామని తెలిపారు. అనంతరం వడ్డెపల్లి మాట్లాడారు. కార్యకర్తలతో కలిసి తన భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక ను ప్రకటిస్తామని తెలిపారు. మిగతా 2లో...


విలపిస్తున్న వడ్డెపల్లి సుభాశ్‌రెడ్డి

బోరున విలపించిన వడ్డేపల్లి

-మొదిటిపేజీ తరువాయి

ఎల్లారెడ్డి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ రెబల్‌గా పోటీలో ఉంటానని కాంగ్రెస్ అభ్యర్థి మదన్మోహన్‌రావును ఓడించడమే తన ధ్యేయమని అన్నారు. తనను నమ్మిన కార్యకర్తలతో నియోజకవర్గం లోని అన్ని మండలాల పల్లెలను చుట్టుముట్టి తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థి మదన్ మోహన్ రావుకు ఓటు వేస్తే అతను కూడా సురేందర్ లాగా కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ జండా పట్టుకుని పార్టీ కండువా కప్పుకొని మీ ముందుకు వస్తాడని ఆయన ఎద్దేవా చేశారు. సుభాష్ రెడ్డి నీ నమ్మి వచ్చిన కార్యకర్తలను తాను వెంట ఉండి వారికి దారి చూపుతానని ఎవరు బాధపడవద్దని ఆయన కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వైఎస్పీ నర్సింలు, ఆఫీజ్ ఆయా మండలాల సుభాష్ రెడ్డి అనుచరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని ఎల్లారెడ్డి, కామారెడ్డి నియోజకవర్గ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. అన్నారంలో కెసిఆర్ గెలుపు కోసం గ్రామ ఆలయంలో పూజలు నిర్వహించి, ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గడ్డం రవీందర్ రెడ్డి, చిన్న గంగారెడ్డి, కూడెల్లి బాలరాజు, స్వామి గౌడ్, కాసర్ల రాజేందర్, దండ బోయిన సంజీవ్, రాజేందర్ గౌడ్, భానూరి నర్సారెడ్డి ఉన్నారు.

నేటి నుంచి జాజాల ప్రచారం

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండలంలోని ముదెల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయం నుండి ఎమ్మెల్యే జాజాల సురేందర్ గాంధారి మండల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు గాంధారి సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్ శనివారం ఒక తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో, ఎమ్మెల్యే సురేందర్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి ప్రచారం చేరవేసే కార్యక్రమం ప్రారంభించనున్నామని, కావున బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు పార్టీ అభిమానులు వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



ఘటనా స్థలంలో మృతిచెందిన భూమన్న

మండల కేంద్రం శివారులోని పాటి హనుమాన్ దేవాలయం సమీపంలో 63 నంబర్ జాతీయ రహదారిపై శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. మోర్తాడ్ మండలం శెట్ పల్లి గ్రామానికి చెందిన సాకలి భూమన్న (55) ద్విచక్ర వాహనంపై మెట్‌పల్లి నుండి కమ్మర్‌పల్లి వైపు వెళు న్నాడు. అదే సమయంలో జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన ముత్యాల భూషణ్ కారులో మెట్‌పల్లి వైపు వెళ్తున్నాడు. పాటీ హనుమాన్ సమీపంలో జాతీయ రహదారిపై కారు, బైక్ ఎదురెదురుగా ఢీకొనడంతో, బైక్ పై నుండి కింద పడ్డ భూమన్న తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకొని ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వహించి, కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు భూమన్నకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియ రాలేదు.

యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని దూపల్లి గ్రామంలో సంగెం భాస్కర్(24) అనే యువకుడు అప్పుల బాధకు తాళలేక మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని రెంజల్ ఎస్ఐ ఉదయ్ కుమార్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. దూపల్లి గ్రామానికి చెందిన లలిత, బ్రహ్మయ్యకు దంపతులకు ఇద్దరు కుమారులు. ఒక కుమార్తె. గత నాలుగు నెలల కిందట కూతురు అనితకు వివాహం చేయగా కొంత అప్పు అయ్యింది. ఆ అప్పులను తీర్చడానికి చిన్న కుమారుడు లక్ష్మణ్ మరిన్ని అప్పులు చేసి దుబాయ్‌కి పంపించగా, పెద్ద కుమారుడు వడ్రంగి పని చేసుకుంటూ అప్పులను తీరుస్తున్నాడు. ఈనెల 25న పురుగుల మందు సేవించాడు. కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ 27న సాయంత్రం మృతి చెందాడు. తల్లి లలిత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని పేర్కొన్నారు.

మద్యం పట్టివేత

నవతెలంగాణ-భీంగల్/ధర్పల్లి

మండలంలోని సికింద్రాపూర్ గ్రామంలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం దాడులు నిర్వహించి అక్రమ మద్యాన్ని పట్టుకున్నారు. అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్నారని సమాచారం మేరకు దాడులు నిర్వహించగా భూక్యా తిరుపతి, షేక్ హస్సేన్ నుంచి 68 వేల రూపాయల విలువగల 56 లీటర్ల ఐఎంఎల్, 21.లీటర్ల బీర్లను స్వాధీనం చేసుకున్నట్టు ఎన్‌ఫోర్స్ మెంట్ సీఐ స్వప్న తెలి పారు. ఈ దాడులలో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్సై రామ్‌కుమార్, హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్, రాజన్న, కానిస్టేబుల్‌లు అవినాష్, గంగారం, లాలు ఉన్నారు.

ధర్పల్లి : మండలంలోని మద్దుల్ అటవీప్రాంతంలో క్రాస్ రోడ్డువద్ద శుక్రవారం రాత్రి భీంగల్ ఎక్సైజ్ అధికారులు స్టాటిక్ సర్వేలైన్ బృందం చేపడుతున్న తనిఖీల్లో 8.1 లీటర్ల మద్యం పట్టుకున్నట్లు అధికారులు వెల్లడించారు. శుక్రవారం రాత్రి మద్దుల అటవీ ప్రాంతంలో వాహనాల తనిఖీలు చేపట్టగా ఇందల్వాయి నుంచి కొటాల్‌పల్లి వైపు టాటా ఏసీ వాహనంలో తనిఖీ చేపట్టగా అందులో 8.1 లీటర్ల లిక్కర్ స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఈతనిఖీల్లో స్టాటిక్ సర్వేలైన్ అధికారులు రాజు, బి.నరేందర్, పి.వేణుమాధవరావు, ఎక్సైజ్ అధికారులు శ్యామ్‌రావు, హెడ్‌కానిస్టేబుల్, సిబ్బంది దత్తాద్రి, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఫాం 12(బి)తో పోస్టల్ బ్యాలెట్

- నవంబర్ 7లోపు సమర్పించాలి
- : కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పోస్టల్ బ్యాలెట్ కోసం అవకాశం కలిగి ఉండి, దానిని వినియోగించదల్చిన వారు నవంబర్ 7 వ తేదీ లోపు నిర్ణీత ఫారం-12(డి) భర్తీ చేసి సంబంధిత నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్ లో కలెక్టర్ శనివారం అత్యవసర సేవల పరిధిలోకి వచ్చే వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 80 సంవత్సరాల పైబడిన సీనియర్ సిటిజన్లకు, 40 శాతానికి పైగా వైకల్యం కలిగిన దివ్యాంగులకు, కోవిడ్ పాజిటివ్ కలిగిన వారికి ఇంటి నుండే ఓటు హక్కును వినియోగించుకునే వెసులుబాటు ఉందన్నారు. అదేవిధంగా అత్యవసర సర్వీసులకు చెందిన వారికి ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని అన్నారు. ఎన్నికల కమిషన్ ద్వారా మీడియా పాసులు కలిగిన జర్నలిస్టులకు కూడా ఈసారి ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎలక్షన్ కమిషన్ అనుమతించిందని తెలిపారు. అయితే పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేసేందుకు వీలుపడని వారు పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని వినియోగించు కుంటే బాగుంటుందని సూచించారు. నవంబర్ 7 వ తేదీ లోపు రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో సమర్పించే ఫారం -12 (డి)లను మాత్రమే పరిగణలోకి తీసుకుని పోస్టల్ బ్యాలెట్ కు అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు. ఫారం -12 (డి) దరఖాస్తులు నోడల్ అధికారి నుండి, రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల నుండి పొందవచ్చని, ఎన్నికల సంఘం పోర్టల్ నుండి కూడా డౌన్ లోడ్ చేసుకోవచ్చని సూచించారు. ఒకసారి పోస్టల్ బ్యాలెట్ కోసం నిర్ణీత ఫారం ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేసే అవకాశం ఇవ్వరని, ఓటరు జాబితాలో వారి పేరును పోస్టల్ బ్యాలెట్ కింద మార్కింగ్ చేయబడుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, నోడల్ అధికారి తిరుమల ప్రసాద్, వేణు, అత్యవసర సర్వీసుల పరిధిలోకి వచ్చే వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాలస్తీనా ప్రజలపై

దుర్మార్గపు సైనిక దాడి ఆపాలి

-మొదిటిపేజీ తరువాయి

జనరేటర్లకు కావలసిన ఇంధనాన్ని కూడా సరఫరా కాకుండా అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. 'అమెరికా ఆయుధ సంపత్తితో ఇజ్రాయిలుకు మద్దతుగా నిలవడంతో ఇజ్రాయిల్ యుద్ధోన్మాద వైఖరి వల్ల ప్రజలు బిక్కు బిక్కు మని జీవితాలను కొనసాగిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు జో బైడన్ ఇజ్రాయిల్ పర్యటన వల్ల వచ్చిన ఫలితం ఇజ్రాయిల్ కు గుడ్డిగా మద్దతు ఇవ్వడమే. ఇజ్రాయిల్ ను 1948 నుండి అమెరికా పెంచి పోషిస్తున్నది. ఇజ్రాయిల్ కు అమెరికా వందల కోట్ల డాలర్లు విలువైన సహాయం, అత్యంత అధునాతనమైన ఆయుధాలు అమెరికా గుమ్మరించింది. 23 లక్షల మంది పాలసీనియన్లు నివసిస్తున్న గాజా పై గత 16 సంవత్సరాలుగా కొనసాగుతున్న అమానవీయ ఆంక్షలను దిగ్బంధనాన్ని సమర్థిస్తూ వచ్చింది. గాజా ప్రజలకు మందులు ఆహారం అందనివ్వడం లేదు. దీన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తున్నది. డబ్ల్యు. హెచ్ .ఓ సైతం మానవతా సాయం అత్యవసరంగా పొందాల్సిన అవసరం ఉందని అంతర్జాతీయ సమాజానికి విజ్ఞప్తి చేసింది. ఇజ్రాయిలు యుద్ధోన్మాద వైఖరిని ప్రపంచ మానవ హక్కుల నిఘా సమస్త విమర్శించింది. కావున పాలసీ నాకు సంఘీభావంగా నిలుద్దాం .అమెరికా సామ్రాజ్యవాదం అండతో ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఖండిద్దాం. ప్రపంచ శాంతి వర్ధిల్లాలని' పిలుపుని చ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జంగం గంగాధర్ నన్నేసాబ్, అంగన్వాడి యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రకళ, ఆశ యూనియన్ జిల్లా నాయకురాలు పద్మ పంచాయితీ జిల్లా అధ్యక్షులు రాజేష్, గ్రామపంచాయతీ జిల్లా ఉపాధ్యక్షులు సాగర్, మధ్యాహ్నం భోజనం జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి గ్రామపంచాయతీ జిల్లా నాయకులు పసియొద్దీన్ , పెద్దలాలు సాయిలు కొండ గంగాధర్, సుదర్శన్ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని దగ్గి రోడ్డు వద్ద వాహనాలను పోలీసులు శనివారం తనిఖీ చేపట్టారు. ఎన్నికల సందర్భంగా సదాశివనగర్ మండలం కామారెడ్డి జిల్లా సరిహద్దుల్లో వాహనాలు తనిఖీ చేస్తున్నారు. స్థానిక పోలీసులు. కేంద్ర బలగాలు ఉన్నారు.

పెరిగిన పెట్టుబడి.. తగ్గుతున్న రాబడి

-మొదిటిపేజీ తరువాయి

రైతులు పంటను ఇక్కడికే తరలిస్తుంటారు.

పెరిగిన పెట్టుబడి.. తగ్గిన రాబడి

పత్తి పంటకు పెట్టుబడి ఎక్కువ దిగుబడి తక్కువగా వస్తుందని రైతులు వాపోతున్నారు. అనుకూలించని ధరలతో సాగు చేసేందుకు రైతులు ఆసక్తి చూపడం లేదు. దీనికి తోడు మద్నూర్ మార్కెట్ నకిలీ పట్టీలతో వ్యాపారుల మోసాలు పత్తి పంట బాగోలేదని తేమ అధికంగా ఉందని అడత్ హమాలిలో అధిక కోతలు విధిస్తూ మోసాలు చేస్తుండటతో రైతులు విసిగెత్తిపోతున్నారు. దీంతో పత్తి సాగుపై మండల రైతులు మొగ్గు చూపడం లేదు.

కొనుగోలు కేంద్రాల్లో తక్కువ..

ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం పత్తి పంటకు మద్దతు ధర క్వింటాలుకు 7020 రూపాయలుగా ప్రకటించింది. ప్రస్తుతం ఒక ప్రైవేటు పత్తి మిల్లు పత్తి పంట కొనుగోలు ప్రారంభించింది. పత్తి ధర క్వింటాలుకు 7200 ప్రకటించి కొనుగోలు చేస్తున్నారు. ధరలో కొద్దిగా అధికంగా ఉన్నప్పటికీ అడత్ హమాలి తేమ పేరుతో మోసాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వం మద్దతు ధరతో సిసిఐ కొనుగోలు ప్రారంభిస్తే పత్తి రైతులకు అనుకూల ధరలతోపాటు అడత్ హమాలి తేమ వంటి మోసాలు జరగకుండా ఉంటాయని పత్తి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పత్తి పంట మద్దతు ధర కరపత్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు సిబ్బంది గ్రామ గ్రామాన ప్రజలకు తెలియపరిచే విధంగా గోడలకు అతికిస్తున్నారు. ప్రభుత్వం సిసిఐ ఆధ్వర్యంలో మద్దతు ధర కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే ప్రైవేటు పత్తి కొనుగోళ్ల వ్యాపారుల మోసాలు జరగవని ధరలు పెరిగే అవకాశాలు ఉంటాయని పత్తి సాగు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గత మూడు సంవత్సరాల కాలంగా మద్నూర్ మండలంలో పత్తి పంట సాగు 2021లో 1127 ఎకరాలు, 2022లో 1790 ఎకరాలు, 2023లో కొద్దిగా సాగు పెరిగి 2759.25 ఎకరాలు పత్తి పంట సాగు జరిగినట్లు మండల వ్యవసాయ అధికారి రాజు తెలిపారు.

పత్తి కొనుగోళ్లలో మద్నూర్ వ్యవసాయ మార్కెట్ ఇటు తెలంగాణ అటు మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాలకు ప్రఖ్యాతగాంచింది. పంట సాగును బట్టి మూడు రాష్ట్రాల రైతులు పత్తి అమ్ముకోవడానికి మద్నూర్ మార్కెట్‌కు ప్రతి సంవత్సరం సీజన్లో దాదాపు మూడు నాలుగు నెలల పాటు రోజుకు కొన్ని వేల క్వింటాళ్ల పత్తి మద్నూర్ మార్కెట్ కు తరలి వచ్చేది. ఈ ఏడాది పత్తి పంట సాగు గణనీయంగా తగ్గినట్టు తెలుస్తోంది. ఇటు తెలంగాణ అటు మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాల్లో పత్తి పంట సాగు ఏ విధంగా ఉందో ఈ ఏడాది మద్నూర్ మార్కెట్లో పత్తి ధర ఏ విధంగా కొనసాగుతుందో రోజుకు ఎన్ని వేల క్వింటాళ్ల పత్తి మార్కెట్ కు వస్తుందో రైతులకు ప్రైవేట్ వ్యాపారులు కొనసాగించే మోసాలను ప్రభుత్వ పరంగా ఏ విధంగా సహాయ సహకారాలు అందుతాయో వేచి చూడాలి.

మరోసారి దీవిస్తే.. మరింత అభివృద్ధి

- అర్బన్ ఎమ్మెల్యే బిగాల

నవతెలంగాణ-కంఠేశ్వర్

మరోసారి దీవిస్తే.. మరింత అభివృద్ధి చేస్తానని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా అన్నారు. 39, 40వ డివిజన్‌లో చంద్రశేఖర్ కాలనీ, ఎన్జీవోఎస్ కాలనీ, గౌతమ్‌నగర్‌లో ఇంటింటికి తిరుగుతూ శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మీ కంటి ముందే అభ్యర్థి ఇంటి ముందే అభివద్ధి ఉందని అభివద్ధి మద్దతుని ఇస్తూ కారు గుర్తుకి ఓటు వేసి మరోసారి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. అభివద్ధి చేసే పార్టీ ఏది, అభివద్ధిలో ముందుకు తీసుకువెళ్తున్న నాయకుడు ఎవరు అని ఆలోచించాల్సిన సమయం వచ్చిందని ప్రజలకు గుర్తు చేశారు. కేసీఆర్ నాయకత్వంలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నిజామాబాద్ నగరంలో జరిగిన అభివద్ధి పట్ల విజ్ఞులైన


ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త

ప్రజలు మరోసారి దీవిస్తే మరింత అభివద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతుకిరణ్, నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, బి.ఆర్.ఎస్ నాయకులు సుజిత్‌సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, కార్పొరేటర్లు నిచెంగు లత కష్ణ, శివ చరణ్, మాయవార్ సంతోష్, కోఆప్షన్ మెంబర్ చంద్రకళ, ప్రవీణ్‌గౌడ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ల ప్రచారం..

అలాగే బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల గెలుపు కోసం నిజామాబాద్ నగరంలో బి.ఆర్.ఎస్ పార్టీ కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జిలు, నాయకులు, కార్యకర్తలు శనివారం ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో బి.ఆర్.ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే బిగాల గణేష్ నాయకత్వంలో నిజామాబాద్ నగరంలో జరిగిన అభివద్ధిని ప్రజలకు వివరించారు. ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

బోధన్ బిఎల్‌ఎఫ్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్‌డి మోసిన్


దండివెంకట్‌తో బిఎల్‌ఎఫ్ ఎమ్మెల్యే అభ్యర్థి

నవతెలంగాణ-బోధన్‌టౌన్

బోధన్ బిఎల్‌ఎఫ్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎండీ మోసిన్‌ను ఖరారు చేశారు. హైదరాబాద్‌లో బిఎల్‌ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు నల్ల సూర్య ప్రకాష్, ఎం.సి.పి.యు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాధాగోని రవి, బిఎల్‌ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్, వనం సుధాకర్ శనివారం ఎమ్మెల్యే అభ్యర్థుల మూడవ జాబితా విడుదల చేశారు. బోధన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎండీ మోసిన్ ను ఎంపిక చేశారు.

భూపతిరెడ్డికి సన్మానం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

నిజామాబాద్ రూరల్ టికెట్ కైవసం చేసుకున్న డాక్టర్ భూపతిరెడ్డిని జక్రాన్‌పల్లి మండల యువజన విభాగం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ ఎలక్షన్లలో యువత ముఖ్యపాత్ర పోషించి కాంగ్రెస్ పార్టీ విజయానికి కషి చేయాలని డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు చిన్నారెడ్డి, యువజన విభాగం మండలాధ్యక్షులు సొప్పరీ వినోద్, ప్రధాన కార్యదర్శి వసంతరావు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, ఓబీసీ జిల్లా జనరల్ సెక్రెటరీ పడాల నారాయణ, శ్రీనివాస్, యువజన విభాగం మండల ఉపాధ్యక్షులు కేసుపల్లి ప్రణయ్, వంశీ, జిల్లా జనరల్ సెక్రెటరీ గన్న లక్ష్మణ్, మైనార్టీ అధ్యక్షులు సైకిల్ టెక్స్ అక్బర్, కలిగోట గంగాధర్ పాల్గొన్నారు.


భూపతిరెడ్డిని సన్మానిస్తున్న పలువురు

వేముల సమక్షంలో బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

- గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మంత్రి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ముఖ్యమంత్రి కేసిఆర్ జనరంజక పాలన, బాల్కొండ నియోజకవర్గంలో జరిగిన అభివద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, యువకులు శనివారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. మోర్తాడ్ మండల శెట్పల్లి గ్రామం నుంచి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన యువకులు, భీంగల్ మండలం మెండోర గ్రామం నుండి, భీంగల్ పట్టణ కేంద్రం నుండి కాంగ్రెస్, బీజేపీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, యువకులు సుమారు 200 మంది రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సమక్షంలో వేల్పూర్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి ప్రశాంత్‌రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


బీఆర్‌ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి

ఎమ్మెల్యే షకిల్‌పై పనికిరాని విమర్శలు మానుకోవాలి

- టీ ఎమ్మార్పీఎస్ నాయకుల హెచ్చరిక

నవతెలంగాణ-బోధన్

మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంపల్లి ఎల్లయ్య ఎమ్మెల్యే షకీల్ ఆమీర్‌పై పనికిరాని ఆరోపణలు చేస్తూ విమర్శించడం సరికాదని, అలాంటి పద్ధతి మార్చుకోవాలని టీఎమ్మార్పీఎస్ నియోజకవర్గ నాయకులు మందర్న నాగరావు, పానుగంటి సాయిలు అన్నారు. శనివారం సాలూర మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్‌లో అంబేద్కర్ భవన్ కోసం ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ రెండు ఎకరాల స్థలం కేటాయించి, 50 లక్షల రూపాయిల నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండటం వలన ఆ పనులు నిలిచిపోయాయని పేర్కొన్నారు. కానీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ అంబేద్కర్ భవనం కోసం ప్రకటన చేసి మోసం చేశారని మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంపల్లి ఎల్లయ్య విమర్శించడం సరికాదన్నారు. బోధన్ మున్సిపల్ చైర్మన్ స్థానం జనరల్ రిజర్వేషన్ ఉండగా ఒక దళితుడైన ఆనంపల్లి ఎల్లయ్యను ఎమ్మెల్యే షకీల్ మున్సిపల్ చైర్మన్‌గా చేశారని గుర్తు చేశారు. అయినా గాని ఎమ్మెల్యే చేసిన మేలు మరిచిపోయి ఇలా నోటికి వచ్చినట్లు మాట్లాడడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. ఈ ఎన్నికలలో దళితులంతా ఎమ్మెల్యే షకీల్ అమీర్‌కి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారని వారు అన్నారు. ఈ సమావేశంలో నాయకులు మైసయ్య, చాందు, సుభాష్, చంటి, అశోక్, బాల్రాజ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న టీ ఎమ్మార్పీఎస్ నాయకులు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

నవతెలంగాణ-ఆర్మూర్

రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో అధ్యక్షులు పట్వారి గోపికష్ణ అధ్యక్షతన పట్టణంలోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డాక్టర్ నరేష్‌కుమార్ మయూరి హాస్పిటల్ సౌజన్యంతో విద్యార్థులకు శనివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రతినిత్యం పోషకాహారంతో కూడిన ఆహారం తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా విటమిన్ ఏడికి సంబంధించిన ఆహారం, పండ్లు, కూరగాయలు, పాలు, గుడ్లు వంటి ఆహార పదార్థాలు ప్రతిరోజు తీసుకోవాలని సూచించారు.



మాట్లాడుతున్న వైద్యులు

అదేవిధంగా ప్రతి విద్యార్థికి నేత్ర పరీక్షలు చేసి ఉచితంగా వారికి ఐ డ్రాప్స్, మందులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసయ్య గారు మాట్లాడుతూ రోటరీ సేవలు నేటి సమాజానికి చాలా అవసరం అని వారు విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరం వారికి ఎంత ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి పట్వారి తులసి, ప్రాజెక్ట్ చైర్మన్ గోనె దామోదర్, రోటరి మాజీ అధ్యక్షులు ప్రవీణ్ పవర్, పుష్కర్ రావు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గల్లిగల్లీలో హోరెత్తిన ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-బోధన్

ఎన్నికల ప్రచారం రోజురోజుకు ఊపందుకుంటుంది. శనివారం బీఆర్‌ఎస్ పార్టీల నాయకులు సాలూర మండలంలోని జాడిజమాల్‌పూర్, మంధర్న, సాలూర, హూన్స గ్రామాలలో జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే షకీల్ ఆమేర్‌ను భారి మెజారిటీతో గెలిపించాలని నాయకులు ఓటర్లను కోరారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై, ఎన్నికల మేనిఫేస్టోపై ఓటర్లకు వివరించారు. ప్రచారంలో నాయకులు బుద్దె రాజేశ్వర్, సొసైటీ చైర్మెన్ జనార్ధన్, వైస్ ఎంపీపీ కోట గంగారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు నర్సయ్య, వెంకట్‌పటేల్, ఏఎంసీ వైస్ చైర్మెన్ షకీల్ తదితరులు పాల్గొన్నారు.

ఛలో డిచ్‌పల్లిని విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న పద్మశాలి సంఘం మండలాధ్యక్షుడు శ్రీపతి శేఖర్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

చలో డిచ్‌పల్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పద్మశాలి సంఘం మండలాధ్యక్షులు శ్రీపతి శేఖర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆదివారం ఎస్ఎల్‌జి గార్డెన్ పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనంకు మండలంలోని గ్రామాల నుంచి పద్మశాలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిజామాబాద్ రూరల్ ప్రధాన కార్యదర్శి, పద్మశాలి సంఘం మండలాధ్యక్షులు శ్రీపతి శేఖర్ తెలిపారు. ఆత్మీయ సమ్మేళనం ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఎమ్మెల్సీ విజి గౌడ్ బాజిరెడ్డి జగన్ పాల్గొంటారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు లోలం జగదీష్, జి ఆర్ రవి, చక్రపాణి, వేణు, రాజు పాల్గొన్నారు.

మాల మహానాడు జిల్లా అధ్యక్షుడిగా మోహన్ రావు ఎన్నిక


నియామకపత్రాన్ని అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్‌రావు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా మాలమహానాడు జిల్లా అధ్యక్షుడిగా ముచ్చటగా మూడోసారి చిట్టెపు మోహన్‌రావు ఎన్నికయ్యారు. హైదరాబాద్ నగరంలోని సోమాజిగూడలో ఏర్పాటు చేసిన మాల మహానాడు రాష్ట్రస్థాయి సమావేశంలో ఆ సంస్థ జాతీయ అధ్యక్షుడు జి. చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షుడు మన్నే శ్రీధర్‌రావు చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందజేశారు. జాతీయ, రాష్ట్రస్థాయి కమిటీల నాయకుల ఆధ్వర్యంలో మోహన్‌రావును శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మోహన్‌రావు మాట్లాడుతూ.. జిల్లాలో మాల మహానాడు బలోపేతానికి మరింత కషి చేస్తానని చెప్పారు. తన ఎంపికకు కషి చేసిన జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి నీరడి రవిలకు మోహన్ రావు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

తూటాలకూ భయపడలే

- సమస్య వస్తే చూసి పారిపోయే వ్యక్తిని కాదు.. పరిష్కరిస్తా..
- దళితుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

గతంలో రెండు సార్లు నక్సలైట్లు తనను చంపడానికి శరీరంలో బుల్లెట్లు దించినా భయపడలేదని, సమస్య వస్తే చూసి పారిపోయే వ్యక్తిని కాదు.. పరిష్కరిస్తానని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. శనివారం డిచ్‌పల్లి మండల కేంద్రంలోని జీ కన్వెన్షన్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం దళితుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గత యాభై ఏళ్లుగా రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు ఒరగబెట్టిందేమీ లేదని, ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాతే దళితులను ఆదుకోవడానికి సీఎం కేసీఆర్ ప్రత్యేక కృషితోనే దళితబంధు ప్రవేశపెట్టి వారికి సమాజంలో మంచి గుర్తింపు తెస్తున్నామని అన్నారు. అంతకుముందు దళితులు ఎమ్మెల్యే బాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్‌ను గజమాలతో ఘనంగా సత్కరించారు. బుద్ధుడి విగ్రహాన్ని బహూకరించారు. దళితులను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్సీ, రూరల్ బీఆర్ఎస్ ఇంచార్జీ వి గంగాధర్ గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ సంబారి మోహన్, ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్మోహన్, కమ్మ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కలగర శ్రీనివాస్, డీసీసీబీ డైరెక్టర్లు లింగన్న, న్యాసరాజేశ్వర్, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు నీరడి పద్మారావు, రూరల్ కన్వీనర్ పాశం కుమార్, నాయకులు ఎస్సీ లింగం, భూమన్న, బాబురావు, విజయ్, గణేష్, ముత్తన్న, పాశం నర్సింలు, ప్రమోద్, రవివర్మ, విజయ్, రవికిరణ్, అంజయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింత శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు శక్కరి కొండ కృష్ణ, దాసరి లక్ష్మీ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను గజమాలతో సత్కరిస్తున్న దళిత నాయకులు

పోటాపోటీ ప్రచారం

- బోధన్ పట్టణంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటాపోటీగా ప్రచారం
- నామినేషన్ పర్వం మొదలుకాకముందే ప్రచారం జోరు

నవతెలంగాణ-బోధన్ టౌన్

బోధన్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ గడప గడప ప్రచారం చేస్తుండగా అలాగే పార్టీకి ధీటుగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు వార్డు ప్రచారం నిర్వహిస్తున్నారు. శనివారం పట్టణ అధ్యక్షులు మహ్మద్ పాషా ఆధ్వర్యంలో పలు వార్డుల్లో కాంగ్రెస్ ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ పలు వార్డుల్లో ప్రచారం నిర్వహిస్తుంది. ఆసరా పింఛన్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ పార్టీ ముందుకు తీసుకెళ్తగా కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆయేషా ఫాతిమా ఆధ్వర్యంలో పలువార్డులలోనూ ప్రచారం నిర్వహిస్తూ గడప గడప బీఆర్ఎస్ పార్టీ నినాదంతో దూసుకు వెళ్తున్నారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ వార్డుకో మహిళ ప్రచారం నిర్వహించాలని ఆదేశాల మేరకు శనివారం నుంచి ప్రతి వార్డులోనూ 40 మంది మహిళలు బీఆర్ఎస్ పార్టీకి ప్రచారం నిర్వహిస్తున్నారు.

కాంగ్రెస్‌లో చేరిన ఇమ్మడి గోపి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ధర్పల్లి మాజీ ఎంపీపీ, ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇమ్మడి గోపి బిజెపికి గుడ్ బై చెప్పి శుక్రవారం దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గత కొన్నేళ్ళుగా బిజెపిలో ఉంటు పలు మండలాల్లో తనదైన శైలిలో ముద్ర వేసుకున్న ఇమ్మడి గోపి నిజామాబాద్ రూరల్ నుండి బిజెపి అభ్యర్థిగా టిక్కెట్ ఆశించారు. రోజు రోజుకు బిజెపి గ్రాఫ్ పడిపోతుండటం, టిక్కెట్ కుడా రాకుండా కొందరు అడ్డు తగులుతుండటంతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముదిరాజ్‌లో ఇమ్మడి గోపికి ప్రత్యేక గుర్తింపు ఉందని మండల నాయకులు పేర్కొంటున్నారు.



ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ఇంటింటా సర్వే

నవతెలంగాణ-కోటగిరి

మండలంలో బీఆర్ఎస్ ప్రభంజనం కొనసాగుతోంది. కుల సంఘాలు బీఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ర్యాలీలు నిర్వహిస్తూ సంఘీభావం తెలుపుతున్నారు.

శనివారం యాద్గార్ పూర్ గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు ఇంటింటికి వెళ్లి నాయకులు సర్వే నిర్వహించారు. కమ్మ సంఘం ఆధ్వర్యంలో కారు ర్యాలీ నిర్వహించి పోచారం శ్రీనివాసరెడ్డికి సంపూర్ణ మద్దతు తెలిపారు.


ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

రూ.400 లకే వంట గ్యాస్

- ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

నవతెలంగాణ-మాక్లూర్

బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు వంట గ్యాస్ రూ.4 వందలకే ఇస్తామని ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని వేణుకిషన్ నగర్ తండా, గంగరమంద, వెంకటపూర్, వల్లభపూర్, మెట్‌పల్లి, దర్గోరా, మందపూర్ గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్రను ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదివరకు బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని, పథకాలను ప్రజలకు వారి మెనిఫెస్టోను వివరించారు. మరో సారి తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచులు రమేష్ నాయక్, అనుగొంటి గంగాధర్, సిలారి మంజుల, చిన్నరెడ్డి, సులోచన, భవాని, ఎంపిపి మస్తా ప్రభాకర్, జీవనన్న యువసేన అధ్యక్షులు రంజిత్, అమ్రాద్ సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ రమణారావు, రజినిష్, యువ నాయకులు నీరజ్, గ్రామశాఖ అధ్యక్షులు ఎం.ఎ.ప్రసాద్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి

- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని చౌట్‌పల్లి గ్రామంలోని గురడి రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం మధ్యాహ్నం నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ మండల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్, గ్రామ ఇంచార్జ్ లుక్క గంగాధర్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బషీరాబాద్‌లో బీఆర్ఎస్ యూత్ సమావేశం..


బీఆర్ఎస్ యూత్ సమావేశంలో నాయకులు

మండలంలోని బషీరాబాద్ గ్రామంలో శనివారం బీఆర్ఎస్ గ్రామ ఇంచార్జ్ లుక్క గంగాధర్ ఆధ్వర్యంలో యూత్ సమావేశాన్ని నిర్వహించారు. ఆదివారం చౌట్‌పల్లిలో జరిగే మండల కార్యకర్తల సమావేశానికి పెద్దఎత్తున హాజరవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 20 యువజన సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు కలిసి రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బైకాన్ మహేష్, మండల కార్యదర్శి ఏనుగు గంగారెడ్డి, ఏఎంసి డైరక్టర్ బోడ దేవందర్, మండల యూత్ ఉపాధ్యక్షులు బందెల రాజు, గ్రామ యూత్ అధ్యక్షులు అబ్బాస్, మండల యూత్ సభ్యులు సక్కరం శ్రీనివాస్, కట్ట సాగర్, ప్రశాంత్, తోట అప్పయ్య, రమేష్, రాజు, బాశెట్టి గంగాధర్, దేవేందర్ పాల్గొన్నారు.

భీంగల్‌లో పోలీస్ కవాతు

నవతెలంగాణ-భీంగల్

అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ఆర్మూర్ ఏసిపి జగదీష్ చందర్ ఆధ్వర్యంలో సీఐ వెంకటేశ్వర్లు 8 మండలాల ఎస్సైలు బీఎస్ఎఫ్ పోలీసులచే పట్టణ కేంద్రం లోని ప్రధాన వీధుల గుండా కవాతు నిర్వహించారు. ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఏసీబీ జగదీష్ చందర్ తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం పోలీసులచే పర్యవేక్షణ ఉంటుందని, అలాగే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల ఘర్షణలు చోటుచేసుకోకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు కూడా ఉంటుందని కనుక ప్రజలందరూ సహకరించాలని ఏసిపి తెలిపారు.


కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

బద్దం మధుశేఖర్ అభినందన సభకు తరలిరావాలి



నవతెలంగాణ-ఏర్గట్ల

ఈ నెల 30న ఐఐహెచ్ఎఫ్‌డబ్ల్యు చైర్మన్ మధు శేఖర్‌కు భీంగల్ సహస్ర ఫంక్షన్ హాల్‌లో జరిగే అభినందన సభకు దళితులు అందరు తరలిరావాలని ఏర్గట్ల మండల దళిత నాయకులు కర పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చేయూత స్వచ్ఛంద సంస్థ ద్వారా గత 32 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు చేస్తున్న డాక్టర్ బద్దం మధు శేఖర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత పదవిని ఇచ్చి గౌరవించిందని, అతని అభినందన సభకు దళితులు కలిసికట్టుగా రావాలని కోరారు. సభకు ముఖ్య అతిథులుగా ఏర్గొల్ శ్రీనివాస్, మల్లెపల్లి లక్ష్మయ్య, రిక్క లింబాద్రి, రెంజర్ల రాజేష్ వస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగా ఎస్సి సెల్ అధ్యక్షులు లక్కం నర్సయ్య, గన్నారపు రాజేశ్వర్, పోలింగ్, హరిదాస్, అట్ల పోచయ్య, సురేష్, ఈర్గాల గణేష్, న్యాత రాహుల్, గద్దె గంగారాం పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీ పథకాలతో అధికారంలోకి వస్తాం

నవతెలంగాణ-రెంజల్

ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని మాజీమంత్రి సుదర్శన్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం మండలంలోని కళ్యాపూర్, కూనేపల్లి, బాగేపల్లి గ్రామాలలో పర్యటించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు తాహెర్‌బిన్ హందాన్, అంతిరెడ్డి రాజారెడ్డి, స్థానిక నాయకులు నాగభూషణం రెడ్డి, ధనుంజయ్, జి.సాయిరెడ్డి, సురేందర్‌గౌడ్, బాబుఖాన్ మనుమడు సైఫ్ ఖాన్, లచ్చేవారు నితీన్, ఒడ్డెక్క మోహన్, నీరడి సాయిలు, దేవిదాస్, యువత సాయినాథ్, రాకేష్ సల్మాన్ ఖాన్, ఎల్.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నెట్వర్కింగ్ డైరెక్టర్‌గా అరుణ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వాకాటి కరుణ ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం యాదగిరి మేనేజ్మెంట్ విభాగం ప్రొఫెసర్ కే అపర్ణను ఇన్ఫ్రాస్ట్రక్చర్, నెట్వర్కింగ్, వెబ్ కౌన్సిలింగ్‌కు డైరెక్టర్‌గా ఉత్తర్వులను శనివారం అందజేశారు.

స్పీకర్ నామినేషన్‌కు సహాయం అందించిన శ్రీనివాస్



నామినేషన్ వేసేందుకు సాయం అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-వర్ని


మండల కేంద్రంలో శనివారం కమ్మ కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో నెహ్రూనగర్ గ్రామానికి చెందిన అబ్బాసాని శ్రీనివాస్ రూ.25వేలను స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి నామినేషన్ వేయటానికి ఆర్థిక సహాయంగా అందించారు. సర్పంచ్ సత్తిబాబు, గోపాల్, మేక వీరాజ్ శాలువాతో సన్మానించారు.

కాసుల వర్సెస్ ఏనుగు

- కుదరని ఏకాభిప్రాయం



కాసుల బాలరాజ్



ఏనుగు రవీందర్‌రెడ్డి

నవతెలంగాణ-నసురుల్లాబాద్

బాన్సువాడ నియోజకవర్గం నుంచి 16 మంది దరఖాస్తుచేసుకున్నారు. వీరిలో ఒకర్ని ఎంపిక చేసే విషయంలో సిగపట్లు పడుతున్నారు. వీరిని కాదని వలస నేతలపై దష్టి పెట్టారు. దరఖాస్తు చేసుకున్న వారిని కాదని వలస వచ్చే నేతల పై అధిష్టానం దష్టి పెట్టింది. బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలందరూ ఐక్యంగా లేకపోవడం, ఒకరికి మరొకరు సహకరించుకోక పోవడంతో పార్టీ అభ్యర్థికి నష్టం జరుగుతుందని సీనియర్ నేతలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. బాన్సువాడ నియోజకవర్గ టికెట్ కోసం బాన్సువాడ వ్యాపారి శ్రీనివాస్, అడ్వకేట్ రామరెడ్డి, బీజేపీ నుంచి ఓ నాయకుల్ని చేర్చుకుని టికెట్ ఇవ్వాలని కొందరు కోరగా అధిష్టానం మాత్రం ఏనుగు రవీందర్ రెడ్డి, కాసుల బలరాజ్ ఇద్దరు కూడా నువ్వా నేనా అన్నట్లు ప్రయత్నిస్తున్నారు. ఢిల్లీ అధిష్టానం మాత్రం మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డికే మొగ్గు చూపుతున్నట్లు తెలిసింది.

కాసుల వర్సెస్ ఏనుగు

ఒకటో తేదీనా ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. బీఆర్ఎస్ ముందస్తుగానే స్పీకర్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి బి ఫామ్ ఇచ్చి ప్రచారంలోకి దించింది. కాంగ్రెస్ పార్టీలో మొదట్లో హడావుడి చేసి తొలి జాబితా ప్రకటిస్తున్నామని చెప్పినా కనీసం ముఖ్య నాయకుల పేర్లు కూడా ప్రకటించలేదు. ఇప్పటికే బీఆర్ఎస్ కార్యకర్తలు గ్రామాల్లో ప్రచారం ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థిని ప్రకటించంక పోవడంతో స్థానిక కార్యకర్తలు ఆందోళనకు గురవుతున్నారు. ఎన్నో ఎండ్లుగా పార్టీ కోసం పని చేసిన కాసుల బాలరాజు గతంలో 59,450 ఓట్లు వచ్చాయి. అలాంటిది మొండి చెయ్యి ఇస్తే కాసుల వర్గం ఏనుగు రవీందర్‌రెడ్డికి మద్దతు ఇస్తారా ఇవ్వరా అనేది ప్రశ్నార్థకంగా మారనుంది.

అధికారంలోకి రాగానే రుణమాఫీ

- అహంకారాన్ని అంతమొందించి ప్రేమను గెలిపించాలి
- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలో రెండులక్షల రుణమాఫీ చేస్తామని, పంట పెట్టుబడి సహాయం కింద ఎకరానికి ప్రతి సంవత్సరానికి రూ.15వేలు అందిస్తామని కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని నర్సాపూర్, ఇనాయత్‌నగర్, కోనాపుర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ మంత్రి ప్రశాంత్ రెడ్డి బాల్కొండ ప్రజలను నిలువు దోపిడీ చేశారన్నారు. ఒకే కాంట్రాక్టర్‌ను పెట్టుకొని కోట్ల రూపాయల దోపిడీ చేశారని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని, తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12వేల సాయం అందిస్తామని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళ ఖాతాలో ప్రతినెల రూ.2వేల 500 జమ చేస్తామన్నారు. ఆర్టీసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తామని తెలిపారు. నియోజకవర్గంలో అహంకారాన్ని అంతమొందించి ప్రేమను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని, నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకేట రవి నాయకులు పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న సునీల్‌రెడ్డి

బీసీల రాజ్యం రావాలి

- అవకాశమిస్తే జనసేన నుంచి.. లేకుంటే స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తా
- నేలపట్ల ప్రణయ్‌గౌడ్



నవతెలంగాణ-డొంకేశ్వర్

బీసీల రాజ్యం రావాలని నేలపట్ల ప్రణయ్‌గౌడ్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తనకు అవకాశమిస్తే జనసేన నుంచి.. లేకుంటే స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తానని చెప్పారు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన తనకు పేదల కష్టాలు తెలుసని చెప్పాడు. తన తండ్రి గణేష్ గౌడ్ ఒక గల్ఫ్ కార్మికుడని, తన తండ్రి పడ్డ కష్టాలు తెలుసని, గల్ఫ్ కార్మికుల సమ స్యలను పరిష్కరిస్తానని వివరించారు. ఆర్మూర్ నియోజకవర్గంలో ప్రతి సంవత్సరం పదివేల ఉద్యోగాలు యువతకు కల్పిస్తానని పేర్కొన్నారు.

సింగారం శ్రీనివాస్‌కు జర్నలిజం విభాగంలో డాక్టరేట్



నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ మాస్ కమ్యూనికేషన్‌లో సింగారం శ్రీనివాస్ పరిశోధక విద్యార్థి బహిరంగ మౌఖిక వైవాను శనివారం నిర్వహించారు. సింగారం శ్రీనివాస్ "రోల్ ఆఫ్ రేడియో ఇన్ రూరల్ డెవలప్మెంట్ ఏ స్టడీ ఆఫ్ ఆల్ ఇండియా రేడియో నిజామాబాద్ ప్రోగ్రామ్స్" అనే అంశంపై సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ గంట చంద్రశేఖర్ పర్యవేక్షణలో లో థీసిస్ సమర్పించారు. అత్యంత వేగంగా శాస్త్ర సాంకేతిక రంగంలో మారుతున్న వర్తమాన పరిస్థితులలో గ్రామీణాభివృద్ధిలో రేడియో పాత్రను సేకరించిన దత్తాంశం ఆధారంగా సిద్ధాంత గ్రంథాన్ని తయారు చేసి యూనివర్సిటీకి సమర్పించారు. రేడియో పాత్ర నేటికీ కీలకంగా ఉందని గుర్తించారు. ఈ వైవా కార్యక్రమానికి ఎక్స్టర్నల్ ఎగ్జామినర్‌గా ప్రొఫెసర్ శ్రీ రామానంద తీర్థ మరట్వాడ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ దీపక్ షిండే హాజరై సిద్ధాంత గ్రంథంపై నిర్మాణాత్మక ప్రశ్నలు సంధించి జవాబులు అడిగి తెలుసుకుని సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్.పి.శాంతభాయి, డాక్టర్ మోహన్, డాక్టర్ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండలంలోని ఇందల్‌వాయి, తిర్మన్‌పల్లి గ్రామాలకు చెందిన పలువురు బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి సమక్షంలో ఇందల్‌వాయి కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం పార్టీలో చేరారు.

షకీల్ గెలుపు ఖాయం

నవతెలంగాణ-ఎడపల్లి

బోధన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రస్తుత ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమీర్ గెలుపు ఖాయమని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని మంగళ్‌పాడ్, ఎడపల్లి మండల కేంద్రంలో ఆ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

'ఆకతాయిల అడ్డా'కు స్పందన



నవతెలంగాణ-ధర్పల్లి

'ఆకతాయిల అడ్డా.. ఎంపిడిఓ కార్యాలయ ఆవరణ' అనే శీర్షికన నవతెలంగాణలో ప్రచురితమైన కథనానికి శుక్రవారం ఎట్టకేలకు ధర్పల్లి పోలీసులు స్పందించారు. అనుమానితుడిగా భావిస్తున్న వ్యక్తిని పట్టుకొని విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ వంశీ కృష్ణ తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు వ్యక్తిని పట్టుకున్నామని విచారణ అనంతరం పూర్తి వివరాలు అందిస్తామని తెలిపారు.

జానకంపేట్ ఆలయానికి తాళం



ఆలయాన్ని మూసివేస్తున్న అధికారులు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని జానకంపేట శివారులో గల పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు వేద పండితులు గుడి తలుపులు మూసివేశారు. శనివారం పౌర్ణమిలో భాగంగా చంద్రగ్రహణం ఉండడం వల్ల మూసివేసినట్లు ఆలయ కమిటీ జూనియర్ అసిస్టెంట్ రఘు తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు యధావిధిగా భక్తుల కొరకు ఆలయ తలుపులు తీయనున్నట్లు ఆయన తెలిపారు.

భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని 8 వ వార్డులో హనుమాన్ ఆలయంలో బిఆర్ఎస్ నాయకులు శనివారం పూజలు నిర్వహించి అనంతరం బిఆర్ఎస్ మేనిఫెస్టోను గడప గడపకు తిరుగుతూ వివరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, డి సి సి బి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ ఎగుల నరసింహులు, జడ్పిటిసి ఉషా గౌడ్, మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు అధిములం సతీష్, బి ఆర్ ఎస్ నాయకులు నునుగొండ శ్రీను, గాదె తిరుపతి, ఎడ్ల కిషన్ నాగం సురేందర్, అరవింద్ గౌడ్, జగన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ తగాదాల్లో ఒకరి హత్య

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని చౌటపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగిన కుటుంబ తగాదాల్లో పల్లపు ఎల్లయ్య (40) అనే వ్యక్తి హత్యకు గురైన ఘటన చోటుచేసుకుంది. భీంగల్ సిఐ వెంకటేశ్వర్లు, కమ్మర్‌పల్లి ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామంలోని వడ్డెర కాలనీకి చెందిన మృతుడు పల్లపు ఎల్లయ్య, పల్లపు రాజు భార్యాభర్తలు. పల్లపు ఎల్లయ్య బతుకుదెరువు కోసం దుబాయ్ వెళ్లి నెల రోజుల క్రితమే ఇంటికి తిరిగి వచ్చాడు. వీరి కుమారుడు పల్లపు నవీన్ కూడా గత 15 రోజుల క్రితం దుబాయ్ నుండి ఇంటికి వచ్చాడు. శుక్రవారం రాత్రి సుమారు 10గంటల సమయంలో వారి ఇంటి వద్ద పల్లపు ఎల్లయ్యకు, తన భార్య పల్లపు రాజు, కుమారుడు పల్లపు నవీన్‌తో గొడవ జరిగింది. తల్లి, కుమారుడు ఇద్దరు ఎల్లయ్యను గొంతు పిసికి కొట్టడంతో తల వెనకాల దెబ్బ తగిలి చనిపోయాడు. మృతుడికి పెద్దక్కైన బోదాసు లక్ష్మి తగు చర్య గురించి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు ఎస్ఐ వివరించారు.



మృతి చెందిన ఎల్లయ్య

శతాధిక వృద్ధురాలు మృతి



నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని టీచర్స్ కాలనీలో నివసించే చిలుక గంగుబాయి (105) శతాధిక వద్ధురా లు మతిచెందింది. కాగా శనివారం ఆమె అంత్య క్రియలు నిర్వహించారు. పట్టణంలోని టీచర్స్ కాలనీకి చెందిన చంద్రమౌళి స్వామి తల్లి గంగుబాయి 105 సంవత్సరాలు జీవించారు. ప్రస్తుతం చంద్రమౌళి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఓంకారేశ్వరం వద్దగల దోలారి ఆశ్రమంలో ఉంటున్నారు. చంద్ర బిందు మహారాజ్ ప్రధాన శిష్యుడైన చంద్రమౌళి స్వామి తల్లి గంగుబాయి 104 సంవత్సరాలు ఆరోగ్యంగా జీవించి అన్ని పనులు చేసుకునేది. ఈమెకు ఆరుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. గంగుబాయి మతి వార్త తెలియగానే చంద్రమౌళి శిష్యులు, అనుయాయులు, సన్నిహితులు టీచర్స్ కాలనీలోని ఇంటికి తరలివచ్చి గంగుబాయి మతదేహానికి నివాళులర్పించారు. అంత్యక్రియల్లో పట్టణానికి చెందిన పలువురు పాల్గొన్నారు.

ఎక్సైజ్ దాడుల్లో గంజాయి పట్టివేత

నవతెలంగాణ-భీంగల్

భీంగల్ ఎక్సైజ్ సీఐ వేణు మాధవ్ ఆధ్వర్యంలో ఇంద ల్వాయి రైల్వేస్టేషన్‌లో దాడులు నిర్వహించి 70గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అలాగే నిజామా బాద్‌లో ఎండు గంజాయి విక్రయిస్తున్న అర్సపల్లికి చెందిన షేక్ హుస్సేన్‌ను పట్టుకొని అరెస్టు చేసి అతని వద్ద నుండి 470 గ్రాములు అతని ఇంట్లో 70 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. అనంతరం విచారణ చేపట్టగా మహారాష్ట్రలోని నాందేడ్ నుండి తక్కువ పరిమాణంలో గంజాయిని క్రమం తప్పకుండా కొనుగోలు చేస్తూ, రైలులో ప్రయాణించి చిన్న ప్యాకెట్లను తయారు చేసి విక్రయిస్తున్నట్లు వెల్లడించినట్లు సీఐ తెలిపారు. ఈ దాడులలో హెడ్ కానిస్టేబుల్ ఫయాజ్, కానిస్టేబుల్ దత్తాద్రిలు ఉన్నారు.



ఎక్సైజ్ దాడుల్లో పట్టుబడ్డ వ్యక్తి

అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-ఎడపల్లి

మండల కేంద్రానికి చెందిన కాల రామచందర్ (34) అనే యువకుడు అప్పుల బాధతో తన ఇంట్లోనే ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై విక్రమ్ తెలిపారు. మృతుని తల్లి సావిత్రి ఫిర్యాదు మేరకు పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



రామచందర్ (ఫైల్)

సాటాపూర్ మాజీ ఎంపీటీసీ అనారోగ్యంతో మృతి

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని సాటాపూర్ గ్రామానికి చెందిన ఎంపీటీసీ, మండల కో ఆప్షన్ సభ్యులు ఇక్బాల్‌ఖాన్ అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన గత కొన్ని సంవత్సరాలుగా సాటాపూర్ తై బజార్ నడుపుతూ అనేక సేవలను అందించారు. మండలంలో ప్రతి ఒక్కరితో స్నేహ భావంతో కలిగి ఉండేవారు. ఆయన మరణంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.



ఇక్బాల్‌ఖాన్ (ఫైల్)

తహసీల్దార్ ముందు పలువురి బైండోవర్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో పోలీసులు పలువురుని తహసీల్దార్ ముందు బైండోవర్ చేశారు. గత ఎన్నికల సమయంలో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించినందుకు ముందస్తు బైండోవర్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. తిరిగి ఇదే ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే 2 లక్షల వరకు జరిమానా విధిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, జూనియర్ అసిస్టెంట్ నవీన్ తదితరులున్నారు.



తహసీల్దార్ ముందు బైండోవర్ చేసిన పోలీసులు

కాంగ్రెస్సే అధికారంలోకి వస్తుంది

● మాజీమంత్రి సుదర్శన్‌రెడ్డి వెల్లడి

నవతెలంగాణ-ఎడపల్లి

కేంద్రంలో, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మాజీమంత్రి పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. ఎన్నికల సందర్భంగా ఆయన తానాకలాన్, కుర్నాపల్లి, మంగల్‌పాడ్ గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజలపై భారాన్ని మోపుతున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే గ్రామాభివృద్ధి సాధ్యమైందని ఆయన గుర్తు చేశారు. సంక్షేమఫలాలు ప్రతి ఇంటికి చేరినట్లు ఆయన గుర్తు చేశారు. అధికార పార్టీ ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఆ పార్టీ నాయకుల ఇంటికే చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిల్లా రామ్మోహన్, ఉప సర్పంచ్ కుంట శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ యువజన మండల అధ్యక్షులు రంజిత్ గౌడ్, మాజీ సర్పంచ్ చేపూరి గంగాధర్ గౌడ్, మన్నె శోభ, నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న సుదర్శన్‌రెడ్డి

ఆర్ట్స్ కళాశాలలో నూతన షెడ్డును పర్యవేక్షించిన రిజిస్ట్రార్



ఆర్ట్స్ కళాశాలను పరిశీలించిన రిజిస్ట్రార్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో అడ్మిషన్స్, స్కాలర్‌షిప్స్ సెక్షన్ కౌంటర్లలో కళాశాల విద్యార్థులకు ఎండా, వర్షం లాంటి అసౌకర్యాలను నివారించడం కోసం కౌంటర్లపై నూతన షెడ్డును, దరఖాస్తు ఫారం నింపుకొనుటకు సౌకర్యవంతంగా టేబుల్స్ నిర్మాణం ఇంచార్జీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వాకాటి కరుణ ఆదేశాల మేరకు చేపట్టినట్టు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం యాదగిరి వివరించారు. శనివారం యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో అడ్మిషన్స్, స్కాలర్‌షిప్స్ సెక్షన్ కౌంటర్ల నిర్మాణంతో దూర ప్రాంతం నుండి బదిలీ సర్టిఫికెట్లు, అడ్మిషన్ పొందడం, స్కాలర్‌షిప్ రెన్యువల్ కొరకు లైన్లో నిల్చున్న విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ యం.యాదగిరి పర్యవేక్షించి నిర్మాణం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పర్యవేక్షణ సమయంలో రిజిస్ట్రార్ వెంట కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ హారతి, యూనివర్సిటీ ఇంజనీర్ వినోద్ ఉన్నారు.

మంత్రి ప్రశాంత్‌రెడ్డిపై ఆరోపణలు ఖండిస్తున్నాం

● బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పూర్ణానందం

నవతెలంగాణ-ఏర్గట్ల

మంత్రి ప్రశాంత్‌రెడ్డిపై ఆరోపణలు ఖండిస్తున్నామని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పూర్ణానందం అన్నారు. శుక్రవారం తొర్తి, తాళ్ల రాంపూర్, దోంచంద గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి ప్రశాంత్‌రెడ్డిపై చేసిన అవాస్తవమైన ఆరోపణలను బీఆర్ఎస్ పార్టీ తరపున ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గుమ్మిర్యాల్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. బాల్కొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మంత్రిని చూసి ఓర్వలేక సునీల్ కుమార్‌రెడ్డి ఓటమి భయంతో ప్రశాంత్‌రెడ్డిపై అవాస్తవమైన ఆరోపణలు చేస్తున్నాడని, దసరా పండగ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి బాల్కొండ నియోజకవర్గ ఆడబిడ్డలకు స్వంత అన్నలాగా చీరలను పంచితే దీనిని రాజకీయం చేయడం ఏంటని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పరామర్శల పేరుతో రాజకీయం చేస్తుంది నీవు కాదా అని ప్రశ్నించారు. యువతను దావత్‌ల పేరుతో మత్తులో ముంచుతూ ప్రలోభ పెడుతుంది నిజం కాదా అన్నారు. ఇకనైనా మంత్రి ప్రశాంత్‌రెడ్డిపై అవాస్తవమైన ఆరోపణలు మానుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో నెరేళ్ల లింగారెడ్డి, సున్నపు అంజయ్య, క్యాతం సుభాష్, ముక్కెర దేవన్న, బాలాజీ గౌడ్, కుర్మ శేఖర్, బద్రి కృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పూర్ణానందం

ఏసీపీగా పదోన్నతి పొందిన ఆర్మూర్ వాసి

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని రాజారాంనగర్ కాలనీకి చెందిన మధనం గంగాధర్ ఏసీపీగా పదోన్నతి పొందారు. నల్గొండ జిల్లాలో ఎస్సైగా పనిచేస్తూ రంగారెడ్డి తదితర ప్రాంతాల నుంచి స్పెషల్ బ్రాంచ్ ఇన్వెస్టిగేషన్ బృందంలో సీఐగా కొనసాగుతున్నారు. శనివారం సిటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సందీప్ శాండిలియాను మర్యాదపూర్వకంగా కలిశారు. చిన్ననాటి నుండి కష్టపడి చదువుకొని ఏసీపీగా పదోన్నతి పొందడం పట్ల పట్టణానికి చెందిన గంగాధర్ మిత్రబృందం అభినందనలు తెలిపారు.



ఏసీపీగా పదోన్నతి పొందిన గంగాధర్

వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సిఈఓ తేజాగౌడ్ అన్నారు. శనివారం ఇందల్వాయి మండలంలోని నల్లవెల్లి గ్రామంలో నల్లవెల్లి సహకార సొసైటీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని సొసైటి సిఈఓ తేజాగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యాచర్ వచ్చిన తర్వాతనే సీరియల్ ప్రకారం తూకం వేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ శ్రీహరి, కోశాధికారి పిప్పెరా రాజన్న, ఆపరేటర్ శ్రావణ్, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఈవో

పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

● సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు దాస్

నవతెలంగాణ-ఆర్మూర్



పేదల ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు దాస్ అన్నారు. మామిడిపల్లిలో పేదలు నిర్మించుకున్న ఇండ్లకు పట్టాలు ఇవ్వాలని ఆర్మూర్ తహసీల్దార్ శ్రీకాంత్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో స్థానిక ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి హైదరాబాద్, అంకాపూర్ తన నివాసంలో కలిశామని, ఈ విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లామని తెలిపారు. పేదల కోసం పోరాడి ఆక్రమించుకున్న భూముల జోలికి డబ్బు ఉన్న వాళ్ళు వస్తే ఊరుకునేది లేదని ఆయన అన్నారు. అవసరంగా కాలనీలో సమస్యలు సృష్టించవద్దని దాసు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు సూరిబాబు, ఎస్ వెంకటేష్, అలీంబాయి, మగ్దుమ్ పటేల్, శివకుమార్, లతీఫ్, ఇర్ఫాన్, హైమది, ఎం.లక్ష్మి, గంగక్క, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

c m y k

వాల్మీకి జయంతి వేడుకలు

నవతెలంగాణ-బోధన్ టౌన్

పట్టణంలోని ఎల్‌బీఎస్ నగర్‌లో వాల్మీకి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డీ మోహన్‌రెడ్డి వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, బోధన్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, బోధన్ పట్టణ అధ్యక్షులు బాలరాజ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జుక్కల్: మండలంలోని పలు గ్రామాలలో వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లొంగన్ గ్రామంలో సర్పంచ్ నాగలగిద్దె ఉషా రాణి మహ అన్నదానం నిర్వహించారు. బస్వాపూర్‌లో సర్పంచ్ రవి శంకర్ పటేల్ జెండాను ఎగురవేశారు. అనంతరం గ్రామస్తులు వచ్చిన భక్తులకు మహఅన్న ప్రసాదం అందించారు. లొంగన్ గ్రామంలో పెద్దలు సదుపటేల్ , మాజీ సర్పంచ్ విఠల్ , బస్వాపూర్ లో సురేష్ గొండ, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.



చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మద్నూర్: మద్నూర్ మండలంలోని మేనూర్ గ్రామంలోని వాల్మీక దేవాలయం వద్ద మహర్షి వాల్మీక జయంతి వేడుకలు ఆ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహర్షి వాల్మీక జయంతి వేడుకలకు గ్రామ సర్పంచ్ విట్టల్ గురూజీ అలాగే పశు వైద్యులు మద్నూర్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు డాక్టర్ బండి వార్ విజయ్ నాగనాథ్ సార్ అంజనప్ప తదితరులు పాల్గొన్నారు.

బిచ్కుంద: వాల్మీకి మహర్షి జయంతి పురస్కరించుకొని శనివారం బిచ్కుంద మండల కేంద్రంలోని వాల్మీకి మహర్షి మందిరంలో ముదిరాజ్ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వాల్మీకి మహర్షి చిత్రపటంతో గ్రామంలో ఊరేగింపుగా బయలుదేరి భజనలు చేస్తూ ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఏంపీపీ అశోక్ పటేల్, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగనాథ్ పటేల్, మాజీ ఏఎంసీ చైర్మన్ శ్రీహరిరాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటరావు దేశాయ్ ముఖ్య అతిథులుగా పాల్గొని పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సాయిలు, యూత్ అధ్యక్షులు పుట్ట విట్టల్, బంటువిటల్, కప్పగణేష్, డాక్టర్ రాజు సంజు పటేల్, సచిన్, ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లో పలువురి చేరిక



బిఆర్ఎస్‌లో చేరిన పలువురు మంచిప్ప గ్రామస్తులు

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని మంచిప్ప గ్రామస్తులు సర్పంచ్ సిద్ధార్థ కృషితో బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై మంచిప్ప గ్రామ ఒడ్డెర కులానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ కార్యకర్తలు రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకొని 50 మందికి పైబడి గ్రామస్తులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జగదీష్, కోఆప్షన్ అజీమ్ నాయకులు సాయిరాం, నవీన్ పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1920 అక్టోబర్ 31వ తేదీన బొంబాయి నగరంలో భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని, ఈ దేశ కార్మికవర్గానికి పని గంటలు, పని భద్రత, కనీస వేతనాలు అమలు చేయాలని తదితర డిమాండ్లతో ఏర్పాటు చేసిన ఏఐటీయూసీ నాయకత్వంలో 44 రకాల కార్మిక చట్టాలు సాధించుకున్నామన్నారు. కానీ నేడు అధికారంలో ఉన్న బిజెపి ప్రధానమైన కార్మికులకు గుండెకాయ లాంటి 29 చట్టాలను రద్దు చేసిందని వాటి పునరుద్ధరణకు కార్మికులు మరో జాతీయ పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవం అక్టోబర్ 31న యూనియన్ కార్యాలయాలు మండల కేంద్రాల్లో ఘనంగా జెండాలు ఆవిష్కరించి సభలు సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

పారా మిలటరీ కవాతు



పారా మిలటరీ దళం కవాతు

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలో ప్రధాన వీధులలో శనివారం పారా మిలటరీ దళం కవాతు నిర్వహించారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాన్సువాడ డివిజన్ డీఎస్పీ జగన్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఫ్లగ్ మార్చ్ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ రూరల్ సీఐ మురళి, స్థానిక ఎస్సై విజయ్ కొండ , నిజాంసాగర్ ఎస్సై రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లో పలువురు చేరిక



బిఆర్ఎస్‌లో చేరిన సంఘాల సభ్యులు

నవతెలంగాణ-దోమకొండ

దోమకొండ మండలంలోని ముత్యంపేట, లింగుపల్లి గ్రామలలోని వివిధ కుల సంఘల సభ్యులు, యువకులు కాంగ్రెస్, బిజెపి పార్టీలకు రాజీనామా చేసి ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ ఎస్ పార్టీలో శనివారం చేరారు. గంప గోవర్ధన్ వారికి గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున బి ఆర్ ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. రానున్న రోజుల్లో అందరం కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్ కు అండగా నిలిచి భారీ మెజారిటీతో కేసీఆర్ ను కామారెడ్డి నియోజికవర్గం నుండి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముజిబోద్దీన్, జడ్పీటీసీ తిర్మల్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచాల శేఖర్, పార్టీ మండల అధ్యక్షులు మదుసుదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

పని చేసే నేత.. పోచారం

నవతెలంగాణ-నసురుల్లాబాద్

సీఎం కేసీఆర్‌ది రైతు సంక్షేమ ప్రభుత్వమని, గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తోందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మైలారాం సొసైటీ చైర్మన్ పెర్క శ్రీనివాస్ అన్నారు. నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డికే దక్కుతుందన్నారు. శనివారం నసురుల్లాబాద్ మండల కేంద్రంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెర్క శ్రీనివాస్ మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా తాగునీరు, మీషన్ కాకతీయ పథకం ద్వారా సాగునీరు సమృద్ధిగా, గ్రామంలో ఇండ్లు లేని పేదలకు ఉచితంగా డబుల్ బెడు రూములు నిర్మించి ఇవ్వడం, స్థలాలు లేని పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి రెండు పడకల ఇండ్లు మంజూరు చేసి ఇచ్చినట్టు తెలిపారు. మేలు చేస్తున్న స్పీకర్ పోచారమ్‌కు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపిటిసి ఫోరమ్ కన్వీనర్ కంది మల్లేష్, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, నౌషాదుల్లా, భూమయ్య, బానుగౌడ్, సాయిలు,మైషగౌడ్, బాలమల్లు గౌడ్, నర్సింలు గౌడ్, మోసిన, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కార్యకర్తలు

ఎన్నికల సిబ్బందికి శిక్షణా తరగతులు

నవతెలంగాణ-బిచ్కుంద

అసెంబ్లీ ఎన్నికల్లో నిధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు తమ విధులను ఏ విధంగా నిర్వహించాలనే అంశం పై శనివారం బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్‌లు మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు, పోలింగ్ స్టేషన్లో వ్యవహరించాల్సిన బాధ్యతలపై అవగాహన కల్పించారు. పోలింగ్ కేంద్రాలలో అనుకొని ఘటనలు జరిగితే వాటి నివారణ చర్యలు, తప్పులు లేకుండా ఏ సమస్య రాకుండా పోలింగ్ మొదలు కావడానికి ముందే ఈవీఎంలను వివి ప్యాట్, బ్యాలెట్ పేపర్స్, లను సరి చూసుకోవాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఎవరు కూడా నిర్లక్ష్యం చేయకుండా తమకు కేటాయించిన పనిని సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఈ శిక్షణ తరగతుల్లో ఎన్నికల అధికారులు తహసిల్దార్‌లు ముజీబ్, లక్ష్మణ్, రేణుక చౌహన్, డిప్యూటీ తహసిల్దార్ లు భరత్ , రాచప్ప, సీనియర్ అసిస్టెంట్లు విజయ్, శితల్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు సాయిబాబా, శంకర్, దీపక్ లతో పాటు మండల, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు సిబ్బంది పాల్గొన్నారు.



శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న మాస్టర్ ట్రైనర్

బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించినట్టు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దివిటి రమేష్ తెలిపారు. మండలంలోని అయ్యపల్లి తండా పరమళ్ళ గ్రామంలో బీఆర్ఎస్ మండల నాయకులు మండల స్థాయి సర్పంచులు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. గల్లి నుండి మొదలుకొని వాడవాడలా ఇంటింటికి తిరిగి ప్రజలకు ఎమ్మెల్యే జాజాల సురేందర్‌కు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు

కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు



రామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సంబరాలు

నవతెలంగాణ-రామారెడ్డి

ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా మదన్మోహన్‌రావుకు అధిష్టానం టికెట్ ప్రకటించడంతో ఆ పార్టీ శ్రేణులు శనివారం మండల కేంద్రంలో టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మదన్ మోహన్ రావు ను భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలిపిస్తామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు తూర్పు రాజు, దోమకొండ బైరయ్య, వడ్ల లక్ష్మణ్, అంబాయి ప్రసాద్,ఇసన్నపల్లి రఘు, గొల్ల బైరయ్య, తదితరులు ఉన్నారు.

గాంధారి: గాంధారి మండల కేంద్రంలో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు తూర్పు రాజు ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. మదన్ మోహన్‌కు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా తూర్పు రాజు మాట్లాడుతూ మదన్ మోహన్‌ను ఎమ్మెల్యేగా గెలిపించి అధిష్టానానికి బహుమతి అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్, సంతోష్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.



గాంధారిలో...

c m y k

కేంద్ర బలగాల కవాతు

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండల కేంద్రంలో శనివారం ఉదయం ఎన్నికల నేపథ్యంలో ఎల్లారెడ్డి డీఎస్పి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేంద్ర పోలీస్ బలగాల కవాతు చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుండి మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా కబాతు నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంచినీయ ఘటనలు జరగకుండా ప్రజలు స్వచ్ఛందంగా ఓట్లు వేసుకోవడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. గ్రామాలలో రాజకీయ కక్షలు ఘర్షణలు చోటు చేసుకోకుండా కేంద్ర బలగాలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్ యాదవ్, లింగంపేట ఎస్సై ప్రభాకర్, పోలీసులు కేంద్ర బలగాలు స్థానిక పోలీసుల పాల్గొన్నారు.



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ఎన్నికల నియమావళికి అనుగుణంగా వ్యవహరించాలి

- ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులకు కలెక్టర్ సూచన

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళికి అనుగుణంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులకు సూచించారు. శనివారం కలెక్టర్ తన ఛాంబర్లో అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డితో కలిసి ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులతో సమావేశం అయ్యారు. రాష్ట్ర శాసన సభ సాధారణ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులు ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, 127 "ఏ" సెక్షన్ ప్రకారం ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు లోబడి రాజకీయ పార్టీల ప్రచార సామాగ్రి ముద్రణ పనులు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల నోటిఫికేషన్ తేదీ సమీపిస్తున్నందున వివిధ రాజకీయ పార్టీలు తమ పార్టీల ప్రచార సామాగ్రి ముద్రణకు ప్రింటింగ్ ప్రెస్



లకు వస్తారని, అయితే అనుమతి పొందిన వాటిని మాత్రమే ముద్రిం చాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పార్టీలు తాము ప్రచురిం చవలసిన వివరాలకు సంబం ధించిన అంశాలను నిర్ణీత ప్రోఫార్మలలో సమర్పించాలని, అట్టి వాటిని ఎం.సి.ఎం.సి కమిటీ పరిశీలించి 24 గంటలలోగా అనుమతించడం గాని, తిరస్కరించడం గాని జరుగుతుందని తెలిపారు. పోస్టర్లు గాని, కరపత్రాలు గాని, ఇతర ఎన్నికల ప్రచార సామాగ్రి ముద్రించుటకు ముందుగా ఇద్దరు వ్యక్తులు తనకు పబ్లిషర్ తెలిసినట్లుగా ధృవీకరిస్తూ ఇచ్చిన డిక్లరేషన్ కాపి రెండు పత్రాలను పబ్లిషర్ నుండి పొందిన తరువాతనే సదరు ప్రింటరు ముద్రణకు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రింటింగ్ ప్రెస్ యజమానులు ప్రచురించే ప్రచార సామాగ్రిపై ప్రింటింగ్ ప్రెస్ పేరు, చిరునామా, సెల్ నెంబర్, ప్రచురణ ప్రతుల సంఖ్య, ప్రచురించే అభ్యర్థి పేరు, చిరునామా వివరాలు తప్పని సరిగా ముద్రించాలని తెలిపారు. ముద్రితమైన ప్రచార సామాగ్రి ప్రతి వెంట ప్రింటర్ మెటీరియల్ డిక్లరేషన్ తో పాటు సూచించిన ప్రొఫార్మాలో ముద్రించిన డాక్యుమెంట్ కాపీల సంఖ్య, ప్రింటింగ్ చేయడానికి వసూలు చేసిన వెల(ధర)కు సంబంధించిన వివరాలను రిటర్నింగ్ అధికారులకు సమర్పించాలని సూచించారు. ప్రింటింగ్, పబ్లిషర్ పేరు లేకుండా ఎన్నికల అంశాలతో ముడిపడిన పోస్టర్లు, కరపత్రాలు,ఇతర ప్రచార సామాగ్రిని ముద్రించినా, నిర్దేశించిన సంఖ్యకు మించి ముద్రించినా ఎన్నికల ప్రవర్తనా నియమావళిలోని ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 127-ఏ ప్రకారం చర్యలకు గురి కావాల్సి ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఎన్‌టీఆర్.. రాజకీయ అడుగు నేర్పారు

- మనసున్న మా రాజు చంద్రబాబు : స్పీకర్ పోచారం

నవతెలంగాణ-వర్ని

'తనకు రాజకీయ జీవితం ఇచ్చింది గత ఎమ్మెల్యే శ్రీనివాస్ రావు అయితే, ఎన్ఆర్ఆర్ అడుగులు నేర్పారని, చంద్రబాబు ఓనమాలు నేర్పారని స్పీకర్ పోచార శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇలా తన రాజకీయ జీవితం 1994 నుంచి ప్రారంభం అయి ఇప్పటికి కెసిఆర్‌తో నియోజకవర్గానికి సేవ చేసే యోగ్యత ఇక్కడి అన్ని వర్గాల ప్రజల ఆశీర్వాదమే కారణం అని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం వర్ని మండల కేంద్రంలో నియోజకవర్గం కమ్మ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి మాట్లాడారు. మొదట 1994లో ఎమ్మెల్యేగా పోటీలో ఉన్నప్పుడు కమ్మ సామజిక వర్గ ప్రజలు, అక్కలు, చెల్లెలు అన్నం పెట్టి ఆశీర్వదించి తన వెంట ఉండి గెలిపించారని, నక్సలైట్లు ఎమ్మెల్యేలను టార్గెట్ చేసి చంపుతామని సమయంలో తను తల దాచుకోవడానికి నీడ నిచ్చింది కమ్మ వర్గ కార్యకర్తలు అని వారి పేర్లను గుర్తు చేసుకున్నారు. ఈనెల 30వ తేదీన బాన్సువాడకు ముఖ్యమంత్రి కేసీఆర్ వస్తున్నారని సభ ముఖంలోని తనతో చేరవానిలో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. తన రాజకీయ స్పీకర్ పదవితో నియోజకవర్గముకు పనులు రావని అభివృద్ధి చెందని అనుకున్న ఆలోచనలకు ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో నేడు కోట్ల రూపాయలు నియోజకవర్గానికి తెచ్చి అభివృద్ధి పరిచానని గుర్తు చేశారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కృషి చేసిన మనసున్న మంచి మహారాజు లాంటి వ్యక్తి చంద్రబాబు నాయుడు అని ఆయనను జైలు పాలు చేయడాన్ని ఖండిస్తున్నానని, చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దక్షిణ భారతదేశంలో చంద్రబాబు నాయుడు మంచి నాయకుడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్ భాస్కర్ రెడ్డి, పోచారం పుష్పమ్మ , ఇంచార్జి పోచారం సురేందర్‌ఎం రెడ్డి, పీపీ మేక శ్రీలక్ష్మి విరాజ్, కోటగిరి సునీత శ్రీనివాస్, రవి కిరణ్, ఏఎం సి వైస్ చైర్మన్ గోపాల్, మేక సత్యనారాయణ, శ్రీహరి, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్

ఎన్ని'కల' తీరింది

- ఎన్నికల వేళ.. హడావుడిగా రోడ్డు పనులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

దాదాపు దశాబ్ద కాలంగా ఆ రోడ్డును పట్టించుకున్న వారే లేరు. తాజాగా ఎన్నికల నేపథ్యంలో హడావుడిగా రోడ్డు పనులు చేపట్టడంతో స్థానికులు ముక్కున వేలేసుకున్నారు.

నగరంలోని నిర్మల హృదయ్ స్కూల్ నుండి హమల్‌వాడి చౌరస్తా (వినాయకలషెడ్) వరకు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. గత 10, 12 సంవత్సరాల నుండి గుర్తుకురాని రోడ్డు ఇప్పుడు గుర్తుకు వచ్చిందా అని స్థానికులు పెదవి విరుస్తున్నారు. ప్రజా ప్రతినిధులు ప్రజల అవసరాలకు కోసం పనిచేయాలి కానీ ప్రజాప్రతినిధుల అవసరాల కోసం ప్రజలకు పని చేయకూడదని ఆరోపిస్తున్నారు.



రోడ్డు పనులు చేపడుతున్న దృశ్యం

అదమరిస్తే అంతే



వార్షాలకు రోడ్డు కోతకు గురై కొట్టుకుపోయిన రోడ్డు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని ఉత్నూర్ గ్రామ సమీపంలో ఇటీవల కురిసిన బారీ వర్షాలకు రోడ్డు కొట్టుక పోయింది. రాత్రి వేల వాహనాలు ఎదురుగా వస్తే ఆదమరిస్తే అంతే. ఈ రోడ్లు వెంట ఎంతో మంది ప్రయాణం చేస్తుంటారు. దగ్గి నుండి గాంధారి, యాచారం, బూర్గుల్, ఉత్నూర్, మంచిప్ప, నిజామాబాద్ వరకూ ఈ రోడ్డు గుండా ప్రయణిస్తారు. రాత్రి వేళ ప్రమాదాల బారిన పడుతున్నారు. వర్షాలు కురిసి నెలలు గడుస్తున్నా పట్టించుకునే వారే లేరని పలువురు విమరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

ఆకట్టుకున్న ఖవ్వాలి

- హైకోర్టు న్యాయవాది ఆధ్వర్యంలో గార్విన్ పండుగ

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట మండల కేంద్రంలోని ఖాద్రి ఫామ్ హౌస్‌లో శుక్రవారం రాత్రి గార్విన్ పండుగ విందు రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది జలమండలి సభ్యులు మమ్మద్ మోహినమ్మద్ ఖాద్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పండుగకు హైదరాబాద్, రంగా రెడ్డి, నిజామాబాద్, బోధన్, మెదక్, కామారెడ్డిజిల్లాతో పాటు దూర ప్రాంతాలకు చెందిన ఆయా పార్టీలకు చెం దిన ప్రజాప్రతినిధులు నాయకులు బంధువులు, అధికా రులు, లింగంపేట మండలంలో ఆయా గ్రామాలకు చెం దిన ప్రజా ప్రతినిధులు పెద్దఎత్తున తరలివచ్చారు. అజ్మీ ర్ దర్గా ట్రస్ట్ సభ్యులు హాజీ సయ్యద్ షబ్బీర్ అహ్మద్ ప్రత్యేకం గా ఖాద్రీ కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ప్రత్యే క ప్రార్థనలు చేశారు. కులమతాలకతీతంగా వేల సంఖ్య లో విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నాగ పూర్ ఖవ్వాలి బృందం ఖవ్వాలి కార్యక్రమం నిర్వహిం చారు. సందర్భంగా మహమ్మద్ మోయిన్ అహ్మద్ ఖాద్రి మాట్లాడుతూ పేదలకు సేవ చేయడం అదృష్టంగా భావి స్తున్నా అని, సేవా పనులకు మతం అడ్డు రాదని అన్నా రు. ఎమ్మెల్యే జాజాల సురేందర్, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ జిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షుల ముజీబుద్దిన్‌తో పాటు పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



నాగపూర్ ఖవ్వాలి బృందం..



హైకోర్టు న్యాయవాది సయ్యద్ హమ్మద్ ఖాద్రీని సన్మానిస్తున్న పలువురు